



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 24 | సంచిక : 279 | ది. 15-1-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| | Vol.No : 24 | Issue No : 279 | Date : 15-1-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |





## భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు కుటుంబం





**చంద్రగిరి,జనవరి 14 (వార్తాప్రభ) :** నారావారిపల్లెలో జరిగిన భోగి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలను భార్య భువనేశ్వరితో సహా కుటుంబ సభ్యులతో కలిసి సీఎం ఆసక్తిగా తిలకించారు. మన సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పేలా నారావారిపల్లెలో భోగి వేడుకలు జరిగాయి.




## భోగి మంటలు అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించడం

- తెలుగు ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ,జనవరి 14 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వంలో జారీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలతో రైతులు ఎదుర్కొన్న క్షోభను త్యజించి వాటిని సంక్రాంతి భోగి మంటల్లో వేసి కొత్త ఆశలకు నాంది పలుకుతున్నారని సమాచార, పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా



మైలవరం నియోజకవర్గంలోని గొల్లపూడి వన్ సెంటర్ వద్ద అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి.. బుధవారం తెల్లవారు జామున నిర్వహించిన భోగి వేడుకల్లో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

- 2లో












## సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి.

**కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి..**



**ఎల్బీనగర్/ జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ జీవన సౌందర్యాన్ని ప్రతిబింబించే మహత్తర పర్వదినమని పేర్కొన్నారు.భోగి మంటలు, రంగవల్లులు,హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు,గాలిపటాల సందడి గ్రామాల్లో పండుగ శోభను మరింతగా పెంచుతున్నాయని అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ఈ పండుగలు అందరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, ఐశ్వర్యం తీసుకురావాలని కోరారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.

**నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా -ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.**



**ఎల్బీనగర్/వార్తప్రభ (జనవరి 14):**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో నిర్వహించిన ముగ్గుల పోటీ వేడుకల సభలో మాట్లాడిన ఆయన, భోగి, సంక్రాంతి, కనుమ పర్వదిన శు భాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు తమ మాతృభాషను, సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు హేయమైన చర్య

**జర్నలిస్టులను అర్ధరాత్రి అరెస్టు చేయడం సరైంది కాదు**
**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి) కొత్తగూడెం: ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టు హేయమైన చర్య అని, జర్నలిస్టుల అక్రమ అరెస్టును ,ఎన్టీవీ కార్యాలయంలోకి చొచ్చుకొని వెళ్లి సోదాలు చేయడాన్ని ఖండిస్తున్నామని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ,ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియాకు ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఉందని అంతేకాని ప్రశ్నించే వారిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి అరెస్టులు చేయడం,జర్నలిస్టులను వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం జర్నలిస్టుల ఇళ్ళ తలుపులు బద్దలు కొట్టడమేంటని ప్రశ్నించారు.ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఏడవ హామీ ప్రజాస్వామ్యం అని చెప్పిన రేవంత్ రెడ్డి మాటలకు,చేతలకు పొంతన లేకుండా పాలన కొనసాగుతోందని విమర్శించారు.ఎటువంటి నోటీసులు,సెర్చ్ వారెంట్ లేకుండా ఎన్టీవీ కార్యాలయంలోకి చొచ్చుకొని వెళ్లి సోదాలు నిర్వహించడం లాంటి దుర్మార్గపు చర్యలను మానుకోవాలన్నారు.మీడియా సంస్థలను భయపెట్టాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చూస్తుందని,సిట్ వేసిన ప్రభుత్వం సిట్ విచారణ జరగకముందే అరెస్టు చేసిన ముగ్గురు జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## "వార్తాప్రభ" నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**కూకట్ పల్లి,జనవరి 14 (వార్తాప్రభ):**వార్తాప్రభ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సీనియర్ బిఆర్ఎస్ నాయకులు టీ.నర్సింలు బుధవారం వారి నివాసం వద్ద ఘనంగా ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వార్త ప్రభ పత్రిక సమాజంలో సమాచార ప్రసారంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్ ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఎర్రన్న,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గులై మెరిసిన మీమ్స్!!

- సోషల్ మీడియా ట్రెండ్స్‌కు ముగ్గు రూపం
- రక్తపింజరి నుంచి బంటి బంటే వరకు
- సృజనాత్మకతను చూపిన యుక్తి శ్రీ, వెన్నెల
- చిన్నారుల క్రియేటివిటీకి గోదావరిఖని ఫిదా






**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 14 (వార్తాప్రభ ప్రతినిధి)**సంక్రాంతి అంటేనే రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు. అయితే, పాత పద్ధతులకు భిన్నంగా, ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న మీమ్స్, పాటలను ముగ్గుల రూపంలో తీర్చిదిద్ది అందరినీ ఆశ్చర్యపరిచారు గోదావరిఖని ఎల్బీ నగర్‌కు చెందిన యుక్తి శ్రీ, వెన్నెల. సాధారణంగా ముగ్గుల్లో పూలు, తీగలు లేదా దేవుళ్ల చిత్రాలు వేస్తుంటారు. కానీ ఈ చిన్నారులు మాత్రం ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో బాగా ఫేమస్ అయిన అంశాలను ఎంచుకున్నారు. వారు వేసిన ముగ్గుల్లో ప్రధానంగా ఆకర్షించినవి: రక్తపింజరిరో.. బుస కొట్టతందిరోయ్: ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న ఈ జానపద గీతానికి సంబంధించిన థీమ్‌ను ముగ్గుగా మార్చేశారు. ఒడియమ్మ బంటే బంటి.. బంటి బంటే: నెట్టింట నవ్వులు పూయిస్తున్న ఈ ఫన్నీ డైలాగ్/సాంగ్‌ను కూడా రంగులతో అందంగా చిత్రించారు. ఫ్లాష్ మ్యాన్: చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరినీ అలరిస్తున్న 'ఫ్లాష్ మ్యాన్' క్యారెక్టర్‌ను ముగ్గు రూపంలో చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు. భోగి పండగ సందర్భంగా వీరు వేసిన ఈ ముగ్గుల ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సాంప్రదాయానికి ఆధునికతను జోడించడం అంటే ఇదే అని నెటిజన్లు వీరి ప్రతిభను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. మేము ఎప్పుడూ వేసే ముగ్గుల కంటే ఏదైనా కొత్తగా చేయాలనుకున్నాము. అందుకే ప్రస్తుతం అందరికీ తెలిసిన సోషల్ మీడియా ట్రెండ్స్‌ను ఎంచుకున్నాము అని చిన్నారులు యుక్తి శ్రీ, వెన్నెల సంతోషంగా తెలిపారు. వీరి సృజనాత్మకతను చూసి ఎల్బీ నగర్ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయసులోనే సమకాలీన అంశాలను ముగ్గుల ద్వారా ప్రదర్శించిన ఈ చిన్నారుల టాలెంట్ నిజంగా అభినందనీయం అని కొనియాడుతున్నారు.

# 4వ డివిజన్‌లో వైభవంగా భోగి సంబరాలు!!

- చెడును వీడి మంచి వైపు సాగాలి
- ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధికి కృషి చేస్తా
- కాంగ్రెస్ నాయకులు కంకణాల మౌనిక రాజు

**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 14 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లో భోగి పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజామున 4వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి కంకణాల మౌనిక రాజు ఆధ్వర్యంలో డివిజన్ ప్రజలు, నాయకులు కలిసి భోగి మంటలు వెలిగించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంకణాల మౌనిక రాజు మాట్లాడుతూ.. భోగి పండుగ అంటే మనలోని పాత ఆలోచనలను, చెడును విడిచిపెట్టి కొత్త ఆశయాలతో, మంచి వైపు అడుగులు వేయాలని సూచించే పండుగ అని పేర్కొన్నారు. డివిజన్ ప్రజలందరి జీవితాల్లో సంతోషం, ఐక్యత మరియు అభివృద్ధి వెల్లివిరియాలని ఆమె ఆకాంక్షించారు. డివిజన్ సమస్యల పరిష్కారంపై ఆమె స్పందిస్తూ......ప్రజల ఆశీర్వాదంతో 4వ డివిజన్‌ను ఆదర్శవంతమైన, అభివృద్ధి చెందిన డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు



నిరంతరం శ్రమిస్తాను అని అందరి సహకారం ఉంటే రాబోయే రోజుల్లో డివిజన్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాను అని హామీ ఇచ్చారు.

# గడ్డి అన్నారంలో ఘనంగా భోగి వేడుకలు

***వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్.***



**ఎల్బీనగర్/జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి):**భోగి పండుగను పురస్కరించుకుని గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని వివేకానంద బస్‌స్టాప్ వద్ద మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో భోగి మంటల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై భోగి మంటలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగి మంటలు జీవితంలోని అశాంతిని దహనం చేసి, భోగభాగ్యాలు, సంక్రాంతి సరికొత్త వెలుగులు, కనుమ ఆనందాలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులకు భోగి పండ్లు పోసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమేష్ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,విభిరుషినేత, రవిచారి,గజం గోవర్ధన్,యదాశంకర్ ,ప్రదీప్,నర్సింహా రావు,విజయ లక్ష్మి,వీక్కీ,సుధీర్,నాగిరెడ్డి మరియు చుట్టుపక్కల పలు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలకు భోగి మంటల సెగ!!

- కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు కంట కన్నీరు
- నట్టేటా ముంచిన రేవంత్ సర్కార్
- నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్ నైజం
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఫైర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 14 (వార్తాప్రభ ప్రతినిధి)**సంక్రాంతి పండుగ వేళ రామగుండం నియోజకవర్గంలో రాజకీయ సెగలు రేగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వినూత్న నిరసన చేపట్టాయి. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ '420 హామీల' పత్రాలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "అధికారంలోకి రావడానికి అమలుకాని హామీలిచ్చి, నేడు ప్రజలను అరిగోస పెడుతున్న రేవంత్ సర్కార్‌ను నమ్మితే నట్టేటా మునగడం ఖాయం" అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసమని, అధికార దాహంతో ప్రజలను వంచించడం ఆ పార్టీకి అలవాటేనని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, సకాలంలో ఎరువుల పంపిణీతో రైతుల కళ్లల్లో ఆనందం చూశామని గుర్తుచేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతుకు కన్నీళ్లే మిగిలాయని, యూరియా కోసం రోజుల తరబడి దుకాణాల ముందు పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. రామగుండం నియోజకవర్గంలో గత రెండేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందని, కేవలం కమీషన్ల వసూళ్లు, కూల్చివేతలు, చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టడమే ధ్యేయంగా కాంగ్రెస్ నాయకులు పనిచేస్తున్నారని విమర్శించారు. మోసపూరిత కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## మాజీ గవర్నర్ దత్తాత్రేయ చే 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**హైదరాబాద్, జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,లిమాజీ గవర్నర్ బండారి దత్తాత్రేయని ఈరోజు మర్యాదపూర్వకంగా హైదరాబాదులో వారిని ఘనంగా సన్మానించి,వారి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ యాదవ్, కోటపల్లి మండల అధ్యక్షులు మద్దూరి గట్టన్నా యాదవ్, గౌరవ అధ్యక్షులు కొండన్న యాదవ్, ఎంకే రాజేష్, మ్యూజిక్ డైరెక్టర్ రమేష్, సతీష్ యాదవ్, నరేష్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## లోక కల్యాణార్థం మహారుద్ర సహిత సహస్రచండీ మహాయాగానికి ఆహ్వానం.



**ఎల్బీనగర్/ వార్తప్రభ(జనవరి 14):**లోక కల్యాణం,దేశ రాష్ట్ర ప్రజల సుఖసంతోషాల కోసం శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో,మెల్లూరి నవీన్ శర్మ నిర్వహణలో రాగన్నగూడ మెయిన్ రోడ్ఉసాగర్ హైవే వద్ద సుమారు 8 ఎకరాల విస్తీర్ణంలో మహారుద్ర సహిత సహస్రచండీ మహాయాగం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మహాయాగానికి హాజరుకావాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ,మేడ్చల్ జిల్లా ఇంచార్జి సామ రంగారెడ్డి , బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, శర్మ , బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## కుటుంబ సభ్యులు మధ్య సంక్రాంతి పండుగ వేడుకలు జరుపుకోవాలి

**తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్**



**హైదరాబాద్ :జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కుటుంబ సభ్యులు మధ్య ఆనందోత్సాహాలతో సంక్రాంతి పండుగ రోజున వేడుకలు జరుపుకోవాలని తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్ కోరారు. బుధవారం అగర్వాల్ సమాజ్ మలక్ పేట యూత్ శాఖ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు పల్లెల్లో కుటుంబాల మధ్య జరిగే ఈ వేడుకలు ఆప్యాయత అనుబంధాలను మరింత పెంచుతాయని అన్నారు. అనంతరం నిర్వాహకులు అనిరుధ్ గుప్తాను ఘనంగా సన్మానించారు.

## పరిశుభ్రత, ఆరోగ్యం,అలంకరణ మేళవింపే ముగ్గులు.

**తాడిబోయిన రామస్వామి యాదవ్.**





**శేరిలింగంపల్లి,జనవరి 14 (వార్తాప్రభ):**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు.దీనిలో భాగంగా బుధవారం మియాపూర్ లో గల టీఎన్ నగర్,స్టాలిన్ నగర్ మరియు వేముకుంట మహిళా భవన్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుందన్నారు.ఈ పోటీలలో 60 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు చంద్రకళ,రాణి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ,అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై చైతన్యపురి పోలీసుల అవగాహన కార్యక్రమం.



**ఎల్బీనగర్/ వార్తప్రభ(జనవరి 14):**మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ లోని న్యూ మారుతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో డ్రగ్స్, గంజాయి నివారణతో పాటు రోడ్డు భద్రతపై 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్థానిక కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా, ఎల్‌బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, ఇబ్రహీంపట్నం ఆర్‌టీఏ ఆఫీసర్ మున్నీషేక్,సీఐ సైదులు, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రత, మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ప్రజలందరికీ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## కేంద్ర నిధులు నూరు శాతం తెచ్చిన కూటమి

కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను సమర్ధంగా రాబట్టడం ఒక ప్రతిభ. సమర్ధత కూడా. ఆ విధంగా చూస్తే ఎన్నో కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉంటాయి. వాటి గురించి తెలుసుకుని వాటి విషయంలో పదే పదే అధికారుల ద్వారా ఒత్తిడి తెస్తూ ఎప్పటికపుడు కేంద్ర ప్రభుత్వ అధికారులు అడిగే వివరాలు ఇస్తూ నిధులను రాబట్టుకోవడం అంటే గ్రేట్ అని చెప్పాలి. దేశంలో ఎన్నో రాష్ట్రాలు ఉంటాయి కానీ అన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులను పూర్తిగా తెచ్చుకోలేకపోతాయి. దానికి కారణం కేంద్రం నిధులు ఇవ్వదని కాదు, అడిగిన వివరాలు ఇవ్వాలి, సకాలంలో అన్నీ పంపించేలా చూసుకోవాలి. ఇదిలా ఉంటే ఏపీకి రావాల్సిన ఆఖరి విడత నిధులు సైతం వచ్చేశాయి. అలా రాష్ట్రానికి రూ. 567 కోట్ల గ్రాంటుని తాజాగా కేంద్రం విడుదల చేసింది. 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు ఆరోగ్య రంగానికి ఆఖరి విడత నిధుల విడుదల అయినట్లుగా తెలుస్తోంది. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వ కృషికి కేంద్రం గుర్తింపుగా దీనిని చెబుతున్నారు. వైద్య ఆరోగ్య రంగం విషయంలో ఏపీ ప్రభుత్వం చేస్తున్న ఖర్చు కేంద్ర నిధులను వినియోగిస్తున్న తీరుతోనే ఈ నిధులు మొత్తంగా విడుదల అయ్యాయని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నూరు శాతం నిధులు తెచ్చుకున్న మూడవ రాష్ట్రంగా ఏపీ ఉందని అంటున్నారు. ఏపీతో పాటుగా తమిళనాడు, త్రిపుర రాష్ట్రాలే నూరు శాతం నిధులు అందుకున్న జాబితాలో ఉన్నాయి. ఇక కూటమి ప్రభుత్వం గత 19 నెలల కాలంలో 48 శాతం నిధులను వైద్యారోగ్య శాఖ కోసం వెచ్చించిందని అధికారులు చెబుతున్నారు. ఏపీ ప్రాధాన్యత : దేశంలో ఆరోగ్య రంగానికి రాష్ట్రాల వారీగా కేటాయించబడిన 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్థి స్థాయిలో సాధించిన ఘనత రాష్ట్రానికి దక్కిందని, ఇది సంతోషించదగిన విషయమని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో వైద్యారోగ్య రంగానికి 15వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన మొత్తం రూ.2,600 కోట్ల గ్రాంటును పూర్తిగా పొందటంలో రాష్ట్రం సఫలీకృతమైంది. ఇందులో భాగంగా ఐదవ ఆఖరి విడతగా రూ.567.40 కోట్ల గ్రాంటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రాష్ట్రానికి సోమవారం నాడు విడుదల చేసినట్లుగా వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చారు. కేంద్ర నిధులు సాధించడంలోనూ వాటి వినియోగంలోనూ వైద్యారోగ్య శాఖ మంచి పనితీరు కనపరిచిందని అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు అవసరాల మేరకు భవనాల నిర్మాణంతో పాటు డయాగ్నోస్టిక్ సేవలను మెరుగుపర్చడానికి, బ్లాక్ లెవల్ పబ్లిక్ హెల్త్ లేబరెటరీల ఏర్పాటుకు 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం వినియోగిస్తుంది.

## సంక్రాంతి సంబరాల్లో అదిరిన ఏం.ఎల్.ఏ.స్టెప్స్



**పామర్రు,జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సంక్రాంతి సంబరాల్లో భాగంగా బోగీ రోజు బుధవారం పామర్రు సెంటర్ లో నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కూటమి బలంగా వుంది అని చూపిస్తూ పామర్రు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి తాడిశెటి నరేష్ తో కలిసి డాన్స్ చేసి యువతను ఉర్రూతలూగించారు. ప్రాంతమంతా యువత టిడిపి నాయకుల చప్పట్లతో మారు మోగింది.

## విజయ డైరీ ని మరింత ఆధునీకరించాలి..

### డెయిరీ లో భోగి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే సుజనా..



**విజయవాడ పశ్చిమ జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి )**పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి బుధవారం ఉదయం 46 వ,డివిజన్ పరిధిలోని విజయ పాల డైరీ ను సందర్శించారు..శ్రీ మిల్క్ ప్రాజెక్ట్ లో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సుజనా చౌదరి పాల్గొన్నారు. అక్కడ గోమాతకు పూజలు నిర్వహించిన అనంతరం కురియన్, కాకాని వెంకటరత్నం, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విజయ డైరీ యాజమాన్యంతో కలిసి ప్లాంటును సందర్శించారు. పాల ద్వారా పాల ప్యాకెట్లను తయారు చేసే విధానంతో పాటు, పాల ఉత్పత్తులు తయారు చేసే ప్లాంటును ఆయన క్షున్నంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ భోగి పండుగ సందర్భంగా విజయ డైరీలో గోమాతకు పూజలు నిర్వహించామని చెప్పారు. అనంతరం ప్లాంటుని కూడా సందర్శించినట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులను అందించే విషయంలో నాణ్యత ప్రమాణాలు బాగున్నాయని, అయితే ప్లాంటు ను మరింత ఆధునీకరించాలని ఆయన యాజమాన్యానిక్కి సూచించారు.. అనంతరం విజయ డైరీ చైర్మన్ జలసాని ఆంజనేయులు మాట్లాడుతూ పాడి రైతుల కుటుంబాలతో నడుపుతున్న విజయ డైరీ తరపున ఆయన రాష్ట్ర ప్రజలకు నగర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి తమ ప్లాంట్ ను సందర్శించారని పలు సూచనలు కూడా అందించారని వాటిని తాము అమలు పరుస్తామని తెలిపారు.... కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, రెడ్డిపల్లి రాజు, మరియు డైరీ సిబ్బంది పాల్గొన్నారు..

# విజయవాడ నగరాభివృద్ధి పై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి - ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

● ఎంపీ కార్యాలయంలో వైభవంగా సంక్రాంతి వేడుకలు ● ఎన్డీయే కూటమి నాయకులు, కుటుంబ సభ్యులతో భోగి మంటలు వెలిగించిన ఎంపి కేశినేని శివనాథ్ ● భోగిమంటల్లో జగన్ ఫోటోతో ఉన్న పాస్ పుస్తకాల ప్రతుల దగ్ధం ● ముఖ్యఅతిథిగా టిడిపి ఎన్టిఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ హాజరు ● ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్
● సంక్రాంతి సంబరాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజలు





**విజయవాడ పశ్చిమ జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ప్రభుత్వంలో విజయవాడ నగర అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవాడ అన్ని విధాలా అభివృద్ధి చేయటం జరుగుతోంది.. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టితో నగరాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. భోగి వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, మహిళా నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. సంక్రాంతి శోభతో ఎంపీ కార్యాలయం కళకళలాడగా, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంపీ కేశినేని శివనాథ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. . విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో భోగి మంటలు వెలిగించి, సతీమణి కేశినేని జానకి లక్ష్మీ, కుమారుడు వెంకట్, కుమార్తె స్నిగ్ధ, ఎన్డీయే కూటమి నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. భోగి వేడుకల ప్రారంభానికి ముందు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ తో కలిసి టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం ఆవరణ లో నిర్వహించిన భోగి వేడుకల్లో ఎంపి కేశినేని శివనాథ్ , సతీమణి కేశినేని జానకి లక్ష్మీ, ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ,, యువ నాయకుడు గద్దె క్రాంతి, ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి పాల్గొని భోగి మంటలు వెలిగించి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటల్లో ఎంపీ కేశినేని శివనాథ్ గత వైసీపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా, జగన్ బొమ్మ ఉన్న పాస్ పుస్తకాల ప్రతులను వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన విధానాలను ఇప్పుడు అదే పార్టీ నేతలే భోగి మంటల్లో వేసి కాలుస్తున్నారని ఎద్దేవా చేశారు.. మెడికల్ కళాశాలలకు సంబంధించిన జీవోలు కూడా వైసీపీ ప్రభుత్వమే తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ప్రజలకు చెందిన ఆస్తులపై గత ప్రభుత్వంలో జగన్ బొమ్మ ముద్రించారని విమర్శించిన ఎంపీ కేశినేని శివనాథ్ , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బొమ్మలను తొలగించి రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలను జారీ చేసినట్లు తెలిపారు. విజయవాడలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడంతో పాటు, నగర మౌలిక వసతులు మెరుగుపరుస్తున్నామని, నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాల కల్పనకు సీఎం చర్యలు తీసుకుంటున్నారని ఎంపీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు బొప్పన భవ కుమార్, జంపాల సీతారామయ్య, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు చలసాని రమణ, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళిత రత్న) , ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు గన్నే ప్రసాద్ (అన్న), చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణ రావు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహాచౌదరి, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి రూరల్ కో-ఆర్డినేటర్ జి.వి.నరసింహారావు, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు నసీమా, విజయవాడ కనకదుర్గ ఆలయ బోర్డ్ సభ్యురాలు సుఖాసి సరిత, క్లస్టర్ ఇన్చార్జులు సుబ్బారెడ్డి , యేదుపాటిరామయ్య, పశ్చిమ నియోకవర్గ డివిజన్ అధ్యక్షుడు సుబ్బయ్య, రాంబాబు, అజీజ్, ఐలా మాజీ ప్రెసిడెంట్ సుంకర ప్రసాద్, టిడిపి నాయకులు గుమ్మడి కృష్ణ, ఎర్నేని వేద వ్యాస్, కోడూరు ఆంజనేయ వాసు, మాదిగాని గురునాధం,సంకె విశ్వనాథం, పీతా బుజ్జి, గొర్తి శ్రీనివాస చక్రవర్తి ఇత్తడి చార్లెస్, కాకు మల్లికార్జున యాదవ్, అబిద్ హుస్సేన్, పామర్తి కిషోర్ లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కృష్ణా మిల్క్ యూనియన్ సంక్రాంతి వేడుకలలో పాల్గొన్న విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి





**విజయవాడ పశ్చిమ జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బుధవారం ఉదయం కృష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీకి విచ్చేసిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి గారికి కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్‌లో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో సుజనా చౌదరి గారు పాల్గొని, ఫ్యాక్టరీ అడ్మిన్ బ్లాక్ ఆవరణలో గోవుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కృష్ణా మిల్క్ యూనియన్ సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఫ్యాక్టరీని సందర్శించిన సుజనా చౌదరి గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, చలసాని ఆంజనేయులు గారి అధ్యక్షతన కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతుల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందని ప్రశంసించారు. అలాగే భవిష్యత్తులో కృష్ణా మిల్క్ యూనియన్ మరింతగా అభివృద్ధి చెందుతూ, పాడి రైతులకు మరింత మేలు చేకూర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ గారు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు మరియు సమితి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం ను సద్వినియోగం చేసుకోండి



**విజయవాడ పశ్చిమ జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్ అన్నారు. గడువు ముగిసిన తరువాత దరఖాస్తు చేయని వారు లేదా చట్ట విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగించేవారిపై ప్రస్తుత చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జారీ చేసినందున దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనధికార భవనాలను క్రమబద్ధీకరించుటకు "భవన క్రమబద్ధీకరణ పథకం ఉ 2025 ను జారీ చేసిన జీ ఓ ఎమ్ ఎస్ నెంబర్ 225, ఎమ్ ఏ అండ్ యూ డి 12. నవంబర్ 2025 ప్రకారం అమలు చేసిందని, . ఈ పథకం కింద 1985 జనవరి 1వ తేదీ తర్వాత నుండి 2025 ఆగస్టు 31వ తేదీ వరకు నిర్మించిన అనధికార భవనాలు, లేదా ఆమోదిత నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అదనపు విస్తరణలు క్రమబద్ధీకరణకు అర్హులని, అర్హులైన భవన యజమానులు పథకం 11. మార్చి 2026 లోపు దరఖాస్తులను సమర్పించవలసి ఉంటుందని, దరఖాస్తులు ఆన్‌లైన్ పోర్టల్ www.bps.ap.gov.in ద్వారా మాత్రమే సమర్పించాలని, దరఖాస్తులను అర్హత కలిగిన లైసెన్స్ టెక్నికల్ పర్సనల్ ద్వారా తయారు చేసి, అవసరమైన పత్రాలతో కలిపి ఆన్‌లైన్ మాడ్యూల్‌లో అప్‌లోడ్ చేయాలని, ఈ పథకం కింద 31 డిసెంబర్ 1997కు ముందు నిర్మించిన భవనాలకు ప్రభుత్వం క్రమబద్ధీకరణ రుసుముపై 25 శాతం రాయితీ మంజూరు చేసిందని, దీని కోసం డిసెంబర్ 31-1997 లోపు చెల్లించిన ప్రాపర్టీ ట్యాక్స్ రశీదు జతపరచాలని అన్నారు. అర్హులైన అన్ని భవన యజమానులు నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకొని తమ భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గడువు ముగిసిన తరువాత దరఖాస్తు చేయని వారు లేదా చట్ట విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగించేవారిపై ప్రస్తుత చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జారీ చేసినందున దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో ఘనంగా భోగి మంటలు.



**పెనుగంచిప్రోలు, జనవరి 14( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం మరియు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు డిప్యూటీ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి సూచనల మేరకు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సాంప్రదాయబద్ధంగా రంగవల్లులు వేసి గొబ్బెమ్మలు పెట్టి భోగి మంటలు వేసి పొంగళ్ళు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చుంచు రమేష్ , తన్నీరు గోపీనాథ్, శనగవరపు వెంకటేశ్వర్లు శాస్త్రి , గజ్జి పెద్ద ఆంజనేయులు, ఆలయ సిబ్బంది, ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, భక్తులు పాల్గొన్నారు ఆలయ ప్రధాన అర్చకులు మర్రెబోయిన గోపి బాబు, ఆలయ అర్చకులు, ఆలయ పురోహితుల ఆంజనేయ శర్మ మంత్రోచ్ఛారణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నడిపేదేమో కార్పొరేట్లు...!

### జీతాలు ఇచ్చేదేమో ప్రభుత్వం...!!



**విజయవాడ పశ్చిమ జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 17 కొత్త వైద్య కళాశాలలో పదింటిని పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం (పి పి పి) పద్ధతితో నిర్వహించాలని నిర్ణయించుకుంది. దీనిని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి భోగి పండగ సందర్భంగా భోగిమంటల్లో జీవో నెంబర్: 590,847 దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా సిపిఐ 45 డివిజన్,కబేళ సెంటర్లో న్యూ భగత్ సింగ్ నగర్ నందు భోగిమంటల్లో జీ ఓ లను సిపిఐ నాయకత్వం దగ్ధం చేసింది. ఈ సందర్భంగా సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ మాట్లాడుతూ గత ప్రభుత్వ ఆంధ్ర రాష్ట్రంలో మెడికల్ కళాశాలలో నిర్మించడానికి ఎన్ఎంసిసీ కోరగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు నిర్మించడానికి అనుమతించారు. 17 మెడికల్ కళాశాలలో ఫస్ట్ ఫేసులో ఐదు మెడికల్ కళాశాలలో పూర్తిచేసి తరగతులు కూడా ప్రారంభించడం జరిగింది. మిగతా మెడికల్ కళాశాలలో భవనాలు నిర్మాణాలు కూడా పూర్తి దశలో ఉన్నాయి. ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర చేసే సందర్భంలో నారా లోకేష్ లక్షలాది మంది విద్యార్థి యువతను పోగేసి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో సీట్లను అంగట్లో సరుకు లాగా అమ్మేస్తుంది అంటూ మన ప్రభుత్వం మన పాలన అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే జీవో నెంబర్ 107, 108 రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ ప్రభుత్వం సీట్లు మాత్రమే అమ్మింది. కానీ ఈ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏకంగా కళాశాలలను భూములను మొత్తం కారు చౌకగా కార్పొరేట్లకు అప్పచెప్పేస్తున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్మించడానికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవంటారు. కానీ అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించడానికి 1754 కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ఉపయోగిస్తున్నారు. మీకు చేతనైతే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థులకు ఉచిత వైద్య విద్యను అందించే విధంగా ప్రయత్నం చేయాలి కానీ విగ్రహాలకు ప్రజాధనాన్ని ఎలా వినియోగిస్తారని ప్రశ్నించారు. విద్యార్థులు,ప్రజల పక్షాన సిపిఐ గా మేము ప్రశ్నిస్తున్నాం. అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ సహాయ కార్యదర్శి అంజూరి సూరిబాబు, స్థానిక నాయకులు పడాల తవుడమ్మ, అప్పాయమ్మ, ఆర్.జ్యోతి,పి.మణి, దుర్గ,సామ్రాజ్యం ,ప్రభావతి,అభి, నన్ను,పి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరంకి లోని నూతన గోశాల ప్రారంభం





**విజయవాడ పశ్చిమ జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో పోరంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన గోశాల షెడ్డును 2026, జనవరి 14న భోగి బుధవారం ఘనంగా ప్రారంభించారు. భోగి రోజున పర్వదినాన్ని పురస్కరించుకుని, సుమారు 27 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ నూతన గోశాల షెడ్డును అధికారులు, పాలకమండలి సభ్యులు ప్రారంభించారు. ఈ నూతన షెడ్డులో 30 ఆవులను సంరక్షించేలా తగిన వసతులు కల్పించారు. దేవస్థానం స్థానాచార్య శివప్రసాద్ నూతన గోశాల షెడ్డుకు ప్రారంభ పూజలు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా గోమాత పట్ల భక్తిని చాటుతూ గోపూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) , కార్యనిర్వహణాదికారి వారు శీనా నాయక్ మరియు పాలకమండలి సభ్యులు వేదం పాఠశాల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో: అవ్వారు శ్రీనివాసరావు, బాడేటి ధర్మారావు, గూడపాటి వెంకట సరోజినీ దేవి. జింకా లక్ష్మీదేవి, మన్నే కళావతి, మోరు శ్రావణి, పానబాక భూలక్ష్మి. సుబ్రహ్మణ్య కుమార్ ఏలేశ్వరపు, సుకాసి సరిత, మార్తి రామబ్రహ్మం, వెలగపూడి శంకర్ బాబు. ప్రధాన అర్చకులు మరియు ట్రస్టీ ఎల్.డి.పి. దుర్గా ప్రసాద్ , మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ వేళ గోవులను పూజించడం హిందూ సంప్రదాయంలో అత్యంత పుణ్యప్రదంగా భావిస్తారు. గోసాల ప్రాముఖ్యత గోవుల సంరక్షణ, వాటి పట్ల గౌరవాన్ని పెంపొందించడంలో ఉంది, ఇది భారతీయ సంస్కృతిలో ముఖ్యమైనది; గోవులను రక్షించడం వల్ల ఆరోగ్యం, శ్రేయస్సు లభిస్తాయని, ఇది దైవిక ఆశీర్వాదాలకు దారితీస్తుందని, ధార్మిక ప్రాముఖ్యత: హిందూ ధర్మంలో గోవులను పవిత్రంగా భావిస్తారు, వాటిని సంరక్షించడం పుణ్యకార్యంగా పరిగణిస్తారు. ఆరోగ్యం , శ్రేయస్సు: గోవులను రక్షించడం వల్ల ఆయురారోగ్యాలు లభిస్తాయని, శ్రేయస్సు పెరుగుతుందని నమ్మకం. సంస్కృతి మరియు సంప్రదాయం: ఆధునిక కాలంలో గో ప్రాశస్త్యాన్ని మరచిపోకుండా, భావితరాలకు తెలియజేయడానికి గోసాలలు, గోపూజలు ముఖ్యమైనవి. గోవుల సేవ, సంరక్షణ వల్ల దైవిక అనుగ్రహం, దీవెనలు లభిస్తాయి. ముఖ్యంగా, గోసాల అనేది గోవుల సంరక్షణ ద్వారా ధర్మాన్ని, సంస్కృతిని కాపాడటం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సందర్భంగా చైర్మన్ మరియు బోర్డు సభ్యులు వేద పాఠశాల సిబ్బంది , వేద విదార్థులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

## ప్రజలకు ఎంపీ కేశినేని శివనాథ్ సంక్రాంతి శుభాకాంక్షలు



**విజయవాడ పశ్చిమ జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగు ప్రజల సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో ఆనందం, ఐక్యత, సుఖసంతోషాలు నింపాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షిస్తూ....విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలతో పాటు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. సంక్రాంతి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో నూతన ఆశలు, ఆశయాలు, సానుకూల మార్పులు తీసుకురావాలి. ప్రత్యేకంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సంక్రాంతి పండుగ ఎంతో ప్రాముఖ్యత కలిగినదని, రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు పేదలు, రైతులు, మహిళలు, యువతకు మేలు చేస్తున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాల కల్పన, విద్య, ఆరోగ్యం వంటి కీలక రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న చర్యల వల్ల రాష్ట్రం వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ఈ సంక్రాంతి పర్వదినాల్లో ప్రజలందరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంప్రదాయ పద్ధతిలో ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని, ప్రతి ఇంట్లో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించే దిశగా ప్రజల సహకారం ఎప్పటికీ అవసరమని ఆయన తెలిపారు.

## శ్రీ కొండలమ్మకు రూ.10వేల సమర్పణ...



**గుడ్లవల్లేరు:జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారికి గుడివాడకు చెందిన భక్తుడు పెద్దింటి లోహిత్ కుమార్ 10,101ను విరాళంగా సమర్పించారు. ఆయన పేరిట అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన వేద పండిలు లడ్డూ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమములో దేవస్థాన చైర్మన్ ఈడే మోహన్, ధర్మకర్తల సభ్యులు కళ్లేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్ర బాబు, ఈఓ ఆకుల కొండలరావు పాల్గొన్నారు.

## కోడి పందేల్లో విజేతలకు బుల్లెట్లు, స్కూటీ బహూకరణ...



**గుడ్లవల్లేరు: జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సంక్రాంతిని పురస్కరించుకుని కష్ణాజిల్లా గుడివాడ, పెడన నియోజకవర్గాల్లో నిర్వహించిన కోడి పందేల్లో విజేతలకు బుల్లెట్లు, స్కూటీ బహూకరించారు. ఆ బహుమతులను స్థానిక నేతల చేతుల మీదుగా అందించారు. గెలుపొందిన విజేతలను పలువురు పందెంరాయుళ్లు అభినందించారు.

## చిన్నారులకు భోగీపళ్లు...



**గుడ్లవల్లేరు: జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ దేవస్థానంలో భోగీ పండగను పురస్కరించుకుని బుధవారం చిన్నారులకు భోగీపళ్లను పోశారు. సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, మహిళలు అధికసంఖ్యలో విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడె వెంకట విష్ణు మోహన్‌రావు(మోహన్), ఈఓ ఆకుల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన సంక్రాంతి




బ్రతుకులోని దుర్గుణాలు
భోగి మంటల్లో కాల్చి
సుగుణాల ఆభరణాలు
నిలువెల్లా ధరించాలి
ప్రవర్తన లో పరివర్తన
మధుమాసమై రావాలి
పెద్దవారి దీవెనలు
సెలయేరులై పారాలి
కాసింత మనిషితనము
మనసులోన క్షమాగుణము
పూలై పరిమళించాలి
ప్రేమ వనమే కావాలి

సంపద ఎంత ఉన్నా
మానవత్వం తరిగితే
జీవితాన గుండు సున్న
అక్షరాల నిజమన్న!
సంస్కారం నీదైతే
నైతిక విలువలు తోడైతే
జీవితాల్లో నవ కాంతి
అప్పుడే నిజ సంక్రాంతి

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు
ఎమ్మిగనూరు,సెల్:9966414580

## సంక్రాంతి అందరి జీవితాలలో వెలుగులు నింపాలి ..

### భోగి వేడుకల్లో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి





**విజయవాడ పశ్చిమ జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి )**విజయవాడ నగర ప్రజలకు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. .కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్ర ప్రజలు ఈ సంక్రాంతి పండుగను ఆనంద ఉత్సాహాలతో జరుపుకుంటున్నారని తెలిపారు . అమరావతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భవానిపురం లోని శివాలయం సెంటర్లో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి అతిథిగా విచ్చేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. తొలుత పిడకలను భోగి మంటల్లో వేసి అనంతరం హరిదాసులకు కానుకలను సమర్పించారు. తదనంతరం కూచిపూడి నృత్యం లో అభినయం చూపిన చిన్నారులను సత్కరించారు.. పిల్లలకు సామూహికంగా భోగి పళ్ళను పోశారు. అమరావతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భవానిపురంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని చెప్పుకొచ్చారు. సంక్రాంతి పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు బబ్బూరి భూపాల్ మాట్లాడుతూ అమరావతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాలగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి కుమార స్వామి,న్యాయవాది నేరేళ్ల ఆంజనేయులు , డాక్టర్ శ్రీలక్ష్మి స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు..

## నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించిన కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా మచిలీపట్నం హౌసింగ్ బోర్డు బైపాస్ రోడ్డు సర్కిల్లో నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ చేశారు.దివంగత ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ఆరాధ్యులునందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ బుధవారం ఉదయం కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జరిగింది.మచిలీపట్నం హౌసింగ్ బోర్డు బైపాస్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన ఈ విగ్రహాన్ని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భవనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ,బిజెపి జిల్లా అధ్యక్షులు చిగురుపాటి శ్రీరామ్, డిసిఎంఎస్ చైర్మన్ జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీ రామారావు వీరాభిమానులను మంత్రి కొల్లు రవీంద్ర ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయి,దివంగత ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ఆరాధ్యులు నందమూరి తారక రామారావు విగ్రహాలను ఒకే చోట ఏర్పాటు చేసుకోవడం హర్షణీయమన్నారుగత నెలలో ఇదే ప్రాంతంలో వాజ్పేయి విగ్రహాన్ని మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారన్నారు. వాజ్పేయి పక్కనే ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం శుభపరిణామంగా మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. ఈ ఇరువురి విగ్రహాలు కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నానికే కాక యావత్తు జిల్లాకే గర్వకారణమని మంత్రి రవీంద్ర ఈ సందర్భంగా అన్నారు

## కోడిపందాలలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని (చిన్ని) శివనాధ్





**విస్సన్నపేట జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో విస్సన్నపేట తాతకుంట్ల గ్రామాలలో సాంప్రదాయానికి చిహ్నంగా ఏర్పాటుచేసిన కోడిపందాలలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్( చిన్ని) పాల్గొన్నారు. టిడిపి యువ నాయకులు మాగంటి సత్యనారాయణ చౌదరి అలియాస్ నాని కుటుంబ సభ్యులు సంయుక్తంగా జై హనుమాన్ విగ్రహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, బిజెపి సీనియర్ జిల్లా నాయకులు గుత్తా శివ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు( బద్దే),డాక్టర్ ఎన్టీ వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను ), ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు, మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు అలవాల రమేష్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, వల్లభనేని వెంకటేశ్వరరావు గరిమెళ్ళ భాస్కరరావు, చెన్నారావు అన్న బాబు, మ్యాంగో మార్కెట్ అధినేత రాయల కిట్టు, పల్లెపాం రాంబాబు తదితరులు పాల్గొన్నారు. మండలంలో అత్యధిక సౌకర్యాలతో సౌకర్యవంతంగా సంక్రాంతి సాంప్రదాయాలకు వేదికగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయటం వందమందికి పైగా తెలుగింటి ఆడపడుచులు ముగ్గుల పోటీలో పాల్గొనడం లక్ష రూపాయలకు పైగా ప్రజలు అందించడం అనాదిగా వస్తున్న కోడిపందాలకు వేదికలు ఏర్పాటు చేయటం గత వైభవాన్ని నేటి తరాలకు తెలియ చెప్పడం హర్షినియమని చెప్పారు.

## రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత

### కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి



**కోరుట్ల,జనవరి 14 (వార్తా ప్రభ ప్రతినిధి):**రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత ఆని కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పేర్కొన్నారు .పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆటో యూనియన్ వద్ద ఆటో డ్రైవర్ల కు రోడ్డు భద్రతలపై ఎస్సై చిరంజీవి అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగారోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం జరుగుతుందన్నారు.రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేదా సీట్‌బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు.ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని, వేగ పరిమితులను గౌరవించడం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చున్నారు. ఇది కేవలం నినాదం మాత్రమే కాదు, అది ఒక జీవన విధానం అన్నారు.మన చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు అపారమైన నష్టం కలిగించవచ్చని, కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమ ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో పోలీస్ స్టేషన్కు వాహనం బహూకరణ



**పామర్రు, జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పామర్రు పోలీస్ స్టేషన్ కు ఎమ్మెల్యేకుమార్ రాజా చొరవతో వాహనం సమకూరింది అని ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఖిత ఇన్ఫా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సహకారంతో కృష్ణా జిల్లాకు మహేంద్ర బొలెరోనాలుగు వాహనాలు మొదటి దశలో రాగా వాటిలో ఒకటి పోలీస్ స్టేషన్కు అందించారు. క్రొత్త వాహనం రావడంతో వాహనం ఇక్కట్లు తొలగాయని ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## గిరినాయుడు కి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఉడతా హజరతయ్య



**చేజర్ల జనవరి 14 (వార్తాప్రభ)** మండలంలోని మాముడూరు గ్రామం నందు ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు కి బుధవారం ఆయన నివాసంలో భోగి సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా సోమశిల 24 ఎల్ కాలువ అధ్యక్షుడు మరియు గొల్లపల్లి గ్రామ టిడిపి నాయకులు ఉడతా హజరత్తయ్య ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు గొల్లపల్లి గ్రామ టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి రథం ప్రారంభించిన వాసిరెడ్డి బెనర్జీ



**పెనుగంచిప్రోలు, జనవరి 14( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతాల గ్రామంలో, భోగి పండుగ సందర్భంగా కొత్తగా శ్రీ అయ్యప్ప దీక్షా స్వాములందరు కలసి నూ కవరపు నాగేశ్వర స్వామి (గురు స్వామి) అధ్యర్యంలో ఏర్పాటు చేసుకొన్న శ్రీ అయ్యప్ప రథం ను శ్రీ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు, వాసిరెడ్డి బెనర్జీ ( గురు స్వామి) ప్రారంభం చినారు , ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దీక్షా స్వాము లు,మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న జంపాల

### ఎంపీ కార్యాలయంలో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు



**ఇబ్రహీంపట్నం,జనవరి 14(వార్తా ప్రభ ప్రతినిధి):**విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ గారి కార్యాలయం లో సంక్రాంతి పండగ సంబరాలు వైభవం గా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) దంపతులు, జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, ఇతర నాయకులతో కలసి పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. భోగి మంటలు, గంగిరెద్దులు, రంగురంగుల ముగ్గులు, హరిదాసు కీర్తనలు తో తెలుగు పల్లె సాంప్రదాయానికి అద్దం పట్టేలా సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలుగు సాంప్రదాయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, సంక్రాంతి అందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆశిస్తూ శు భాకాంక్షలు తెలిపారు జంపాల సీతారామయ్య. ఈ సందర్భం జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ కు శాలువా కప్పి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు జంపాల సీతారామయ్య. తెలుగు సాంప్రదాయ దుస్తుల్లో విజయవాడ ఎంపీ శివనాథ్, సీతారామయ్య సంబరాల్లో పాల్గొన్నారు.

# జనామోదమైన కథనాలకు ప్రతీక నినాదం పత్రిక.

**నికార్సైన జర్నలిజానికి చిరునామా నినాదం.**
**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్,**
**డి ఎస్ ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు.**



**జవహర్ నగర్, జనవరి 14: (వార్తా ప్రభ)** నికార్సైన జర్నలిజానికి చిరునామాగా నినాదం పత్రిక నిలుస్తుందని, జనామోదమైన కథనాలకు, రచనలకు వ్యాసాలకు నినాదమే ఒక జనామోదం లాగా పరిగణించబడుతుందని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, డిఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని సమాజంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతలు నిర్వహించుకుంటూ పోతూ సమ సమాజ స్థాపన, సాంఘిక అభివృద్ధి పేదల పట్ల ప్రేమ, దేశాభివృద్ధికి ఎనలేని కృషి పట్టుదల తదితర సులక్షణాలను కలిగి ఉండాలని తెలిపారు. నికార్సైన జర్నలిజానికి చిరునామాగా మారిన నినాదం పత్రిక 2026 క్యాలెండర్ ను నాచారం ఫైర్ విక్టింగ్ కాలనీ లోని స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయం పరిధిలో జవహర్ నగర్ పుర ప్రముఖులు సీనియర్ నాయకుల మధ్య ఆవిష్కరించారు. అనంతరం శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో సమస్య సందర్భం ఏదైనా అందులో వాస్తవాలు తెలియాలంటే ప్రతి ఒక్కరూ పత్రికలు చదవాలని పత్రికలలోని కథనాలు వార్త, వార్త శైలి సంఘటనలు వార్తలోని భాష, స్థానికులు మాట్లాడే యాస తదితర విషయాలు, పత్రికల్లో పొందుపరిచి, స్థానికులకు అర్థమయ్యే భాషల్లో వివరించాలని తెలిపారు. ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కారం అయ్యేంతవరకు పత్రికలు, విలేకరులు కృషి చేయాలని తెలిపారు. నిజాలను నిర్భయంగా రాసి ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల మధ్య ప్రజల కోసం కృషి చేసే పత్రికల కృషిని వెలకట్టలేమన్నారు. అనంతరం డిఎస్ఎస్ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వార్తల విషయంలో విలేకరులు వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్ని ప్రధాన పత్రికలతో పాటు పోటీపడుతూ నినాదం ముందుకు సాగుతుందడం శుభసూచకమన్నారు. ప్రజలు సైతం నినాదం అందిస్తున్న కథనాలకు నీరాజనాలు పడుతూ అభినందనలు తెలుపుతున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో నినాదం పత్రిక మరింత అభివృద్ధి దశలో ప్రయాణించి ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులను తయారు చేసే విధంగా నినాదం పత్రికా టీం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ సీనియర్ నాయకులు వెంకట్ నరసయ్య, మూల సోమయ్య గౌడ్, బొల్ల పద్మారావు, నాగేష్ రజక, శేఖర్ గుప్తా, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జ్ నరేష్, గజ్జెల రామచందర్, సీనియర్ జర్నలిస్టులు పందిరి శ్రీనివాసులు, మహంకాళి బిక్షపతి, దినేష్, నరసింహ, తూటి శ్రీనివాసు, లక్ష్మణ్, మధు గౌడ్, సత్యనారాయణ, పంబోజు గంగాధర్, శ్రీధర్, గౌరీ శంకర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

***బి సి నేత కృష్ణమోహన్..***



**పెనుగంచిప్రోలు,జనవరి 14 ( వార్త ప్రభ)** నేటి పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి కృష్ణమోహన్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో సంక్రాంతి పండుగ సందర్భంగా ముదిరాజ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. సమాజంలో ఏ పరిణామం సంభవించినా ఆ ప్రభావం ముందుగా కుటుంబ బాధ్యతలు నిర్వహించే మహిళల పైనే పడుతుందని, కనుక మహిళలు చైతన్యవంతులు అయ్యి తమ పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అందరూ సంఘటితం కావాలని, అందుకు సంఘం అండగా నిలుస్తుందని కృష్ణమోహన్ భరోసా ఇచ్చారు.ముదిరాజ్ సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పులి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ రోజుల్లో ఎన్నో పనులున్నప్పటికీ ఉత్సాహ పూరితంగా మహిళలు పాల్గొనడం అభినందనీయం అన్నారు. ముదిరాజ్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు తేనె సులోచన పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ పోటీల నిర్వహణకు పుట్లగారి శ్రీనివాస్ ఆర్థిక సహకారం అందజేశారు ముగ్గుల పోటీల విజేతలకు రాష్ట్ర నాయకులు కృష్ణమోహన్, పులి శ్రీనివాసరావు, కొలకలేటి రమణి, తుంగం వెంకటేశ్వరరావు, పోతురాజు విజయలక్ష్మి, యువతుల కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు మనుసు దేదీప్య, అంగజాల కాశీరాజు, ఎ. గోపాలరావు, అప్పాజీ, సరస్వతి, కోటేశ్వరీ తదితర నాయకులు పాల్గొన్నారుపోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కాటుబోయిన విఘ్నేశ్వరీ, వాడిదల పూజిత, పోతన బోయిన మహాలక్ష్మిలు గెలుచుకున్నారు. విజేతలకు ఆకర్షణీయమైన. బహుమతులు అందజేశారు...

## ఆమనగల్- కల్వకుర్తి మున్సిపాలిటీపై ఎమ్మెల్యే కశిరెడ్డి స్పెషల్ ఫోకస్.





**ఎల్బీనగర్ /వార్తప్రభ (జనవరి 14):**రానున్న మున్సి పాలిటీ ఎన్నికల్లో ఆమనగల్, కల్వకుర్తి మున్సిపా లిటీని గెలుచుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారు. గతంలో ఆమనగల్ మున్సిపాలిటీ బీజేపీ వశం కావడంతో ఈసారి కాంగ్రెస్ విజయంపై ప్రత్యేక దృష్టి సారించారు. పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అనంతరం భారీ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం పెంచుతున్నారు. ఆమనగల్,కల్వకుర్తి మున్సిపాలిటీలు గెలవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే మంచి వ్యూహంతో మంచి పనిచేయనున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యలను అధికారుల

## దృష్టికి తేవడంలో "మీడియా" పాత్ర కీలకం

**డీసీపీ రితిరాజ్ చేతుల మీదుగా 'వార్తాప్రభ' క్యాలెండర్ ఆవిష్కరణ**



**కుత్బుల్లాపూర్, జనవరి 14 (వార్తాప్రభ) :** కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్ మంగళవారం 'వార్తాప్రభ' దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. షాపూర్ లోని డీసీపీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పత్రికా ప్రతినిధులు పాల్గొనగా, డీసీపీ క్యాలెండర్‌ను ఆవిష్కరించి పత్రికా సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో మరియు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో మీడియా పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు. 'వార్తాప్రభ' పత్రిక తన వార్తలతో ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వార్తాప్రభ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జ్ బైరోజు మహేష్, క్రైమ్ రిపోర్టర్ రాజమణి మరియు జర్నలిస్టులు సాయికుమార్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# నూతన సారథికి నీరాజనం!!

**● నేతృత్వానికి గుర్తింపు.. సేవకు సన్మానం ● ఘనంగా సన్మానించిన న్యూ బీడీఎస్ యువత**
**● ఐపీఎఫ్ బలోపేతమే లక్ష్యం ● పాస్టర్ మహిపాల్ రెడ్డి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 14 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మహిపాల్ రెడ్డికి బుధవారం స్థానిక న్యూ బీడీఎస్ యువత ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా యువజన ప్రతినిధులు ఆయనను పుష్పగుచ్ఛాలతో అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు మాట్లాడుతూ, మహిపాల్ రెడ్డి నియామకం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా పాస్టర్ల సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ, చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో ఐపీఎఫ్ సంస్థ మరింత బలోపేతం అవుతుందని, సభ్యులందరికీ న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందని వారు అభిప్రాయపడ్డారు. మహిపాల్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, సామాజిక సేవలో మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని యువత ఈ సందర్భంగా ఆకాంక్షించింది. తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. సన్మాన గ్రహీత మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.... ఐపీఎఫ్ బలోపేతమే లక్ష్యంగా తన బాధ్యత కొనసాగుతుంది అని ఆదిశగా కార్యచరణ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో న్యూ బీడీఎస్ యువత ప్రతినిధులు ప్రసన్నకుమార్, ప్రవీణ్, రోజా నాయకులు, ఐపీఎఫ్ సభ్యులు మరియు స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "రైతుల శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం".

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మరియు గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.**



**ఎల్బీనగర్/వార్తప్రభ(జనవరి 14):**ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొని ,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికే పనిచేస్తోందని,అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ, సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, అవసరమైన పరికరాలకు మరింత సబ్సిడీ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి ,కనుమ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గోపికా గీతం (తిరుప్పావై)

**ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**
**ఇరవై తొమ్మిదవ పాశురం:**



శిట్రం శిఱు కాలే వందున్నై శేవిత్తు,
ఉన్ పోట్రామరై అడియే పోట్రుం పొరుళ్ కేళాయ్,
పెట్రం మేయ్‌త్తుణ్ణుం కులత్తిల్ పిఱందు,
నీ కుట్రేవల్ ఎంగళై కొళ్ళామల్ పోగాదు,
ఇట్రై పఱై కొళ్వానన్న కాణ్ గోవిందా,
ఎట్రైక్కుం ఏళ్ ఏళ్ పిఱవిక్కుం,
ఉన్ తన్నోడు ఉట్రోమే యావోం ఉనక్కే నాం ఆట్చెయ్?వోం,
మట్రై నం కామంగళ్ మాట్రేలోరెంబావాయ్ ?

**భావ వివరణ:**సకల భువనైక నాయకా! ఓ యాదవానందకారకా!ఈ ధనుర్మాసంలో మిక్కిలి వేకువ జామునే లేచి, నీ సన్నిధికి చేరి, నీ బంగారు తామరల వంటి పాద పద్మములకు మంగళాశాసనము చేసి, మేము ఆశించిన ప్రయోజనమేమిటో ఆలకించు.నీవు మా గొల్ల కులమున జన్మించి, మా యదు కులమును, మమ్మల్ని ధన్యులను చేసియున్నావు. పశువులను కాచుకుంటూ, అడవులలో తిరిగే మాకు జ్ఞానం తక్కువ. కానీ, మాపై నీకున్న ప్రేమ వల్ల, మేము చేసే అంతరంగ సేవలను (చిన్న చిన్న కైంకర్యాలను) నీవు తిరస్కరించకుండా స్వీకరించాలి.ఓ యదుకుల సంజాత! మేము ఈరోజు నీ వద్దకు వచ్చింది కేవలం ఆ 'పఱై' అనే వాద్య పరికరాన్ని పొందడానికి మాత్రమే కాదు. అది కేవలం ఒక వంక మాత్రమే! మా వ్రతమూ ఒక నిమిత్తమే! మా నిజమైన కోరిక వేరు.ఓ యాదవ మోక్ష ప్రదాయకా! ఈ నాటికే కాదు... ఎప్పటికీ, రాబోయే ఏడేడు జన్మల వరకు, ఈ కాలతత్త్వం ఉన్నంత వరకు... మాకు నీతో విడదీయరాని చుట్టరికం ఉండాలి. మేము నీకు మాత్రమే సేవ చేసే (కైంకర్యం చేసే) భాగ్యాన్ని ప్రసాదించు. నీ సేవ తప్ప, ఇతర ప్రాపంచిక కోరికలు మా మనస్సులో తలయెత్తిన వెంటనే వాటిని త్రుంచివేసి, మమ్మల్ని నీలో ఐక్యం చేసుకో.

**పరమార్థం (సందేశం):**ఇది తిరుప్పావైలోని అత్యంత కీలకమైన పాశురం. వ్రత ఫలాన్ని (అంతిమ లక్ష్యాన్ని) గొల్లభామలు ఇందులో స్పష్టంగా కోరుకున్నారు.అకించనత్వం: "మేము పశువుల కాపరులం, మాకు జ్ఞానం లేదు" అని చెప్పుకోవడం ద్వారా, భగవంతుని ముందు అహంకారాన్ని పూర్తిగా వదిలివేయడం (నైచ్యానుసంధానం) కనిపిస్తుంది.**నిత్య కైంకర్యం**: భక్తుడు కోరుకోవలసింది మోక్షం (ముక్తి) కాదు, భగవంతుని నిరంతర సేవ (కైంకర్యం). జన్మలు ఎన్ని ఎత్తినా, ప్రతి జన్మలోనూ భగవంతుని స్మరణే కావాలని కోరుకోవడం పరమభక్తికి నిదర్శనం.అన్యధా శరణం: స్వామి సేవ తప్ప వేరే ఏ కోరికా ఉండకూడదని ప్రార్థించడం ప్రపత్తి మార్గానికి శిఖరాగ్రం.
భక్తుల విన్నపం: "ఓ గోవిందా! మాకు మోక్షాన్ని ఇస్తావో, మళ్ళీ జన్మనిస్తావో నీ చిత్తం. కానీ ఎక్కడున్నా, ఎప్పుడూ నీ సేవలోనే ఉండేలా మమ్మల్ని అనుగ్రహించు."

**ఆండాళ్ తిరువడిగళే శరణం**

**రచయిత: వై.ఎస్. యాదవ్, చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుకు స్పీడ్ పోస్టు ఉద్యమం.

**టీ పెన్షనర్స్ రాష్ట కార్యదర్శి హరి అశోక్ కుమార్.**



**జగిత్యాల,జనవరి 14 (వార్తాప్రభ ప్రతినిధి)** పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని,పాత పెన్షన్ పథకం పునరుద్దరణకు పీ.ఎఫ్.ఆర్.డి.ఏ.చట్టం రద్దు చేయాలని కేంద్రప్రభుత్వంను కోరుతూ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి,కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లకు స్పీడ్ పోస్టుల ద్వారా వినతిపత్రాలు పంపు తున్నామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు.బుధవారం జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా,డివిజన్,మండలాల టీ పెన్షన్ సంఘాల ప్రతినిధులు హరి అశోక్ కుమార్ అధ్యక్షతన సమావేశమయ్యారు. అనంతరం 2026 -2027 కేంద్ర బడ్జెట్ 2026 ఫిబ్రవరి 1 ఆదివారం పార్లమెంట్ లో ప్రవేశ పెడుతున్న దృష్ట్యా పెన్షనర్లకి ప్రభుత్వం ప్రతి నెలా ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రాలు రాసి ప్రధాన పోస్టు అఫీసుకు వెళ్ళి స్పీడ్ పోస్టుద్వారా వినతిపత్రాలు పంపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి. హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు,వెల్ముల ప్రకాష్ రావు,ఎమ్.డి .యాకూబ్,సంయుక్త కార్యదర్శులు నాయిని సంజీవ రావు,ఎమ్.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్, కట్ట గంగాధర్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు కే.సత్యనారాయణ,బొబ్బటి కరుణ,విజయలక్ష్మి,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్‌పల్లి అధ్యక్షుడు కే.మురళి,ధర్మపురి అధ్యక్షుడు కే.గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎమ్.డి.యాకోబ్,కార్యదర్శి వీరారెడ్డి, రాయికల్ అధ్యక్షుడు ఎ. రాములు జిల్లా,డివిజన్,మండలాల పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంతతకు హేతువులు

***జవహర్ నగర్ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు.***
***జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్***



**జవహర్ నగర్, జనవరి 14:(వార్తా ప్రభ)**పండుగలు ప్రశాంతతకు హేతువులని, ఆనందానికి, ఆత్మీయతకు, అనురాగానికి, మమకారానికి, పండుగలు నిలయాలుగా నిలుస్తాయని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. జవహర్ నగర్ ప్రజలు ప్రశాంతవంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ జవహర్ నగర్ ప్రజలకు బుధవారం శ్రీకాంత్ యాదవ్ మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పేద, ధనిక భేదం లేకుండా ప్రజలు ఆనందోత్సవాల మధ్య, సకుటుంబ సమేతంగా సంతోషంగా సంక్రాంతి పర్వదినాలను జరుపుకోవాలన్నారు. అందమైన రంగవల్లులతో ఆడపడుచులు ఆకట్టుకోగా, గాలిపటాలు ఎగరవేస్తూ కుటుంబసమేతంగా పండుగను చేసుకోవాలని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలను కోపాడుకోవాలని, పండుగలు ఐక్యమత్యాని చాటుతాయన్నారు. ఈ మకర సంక్రాంతి పండుగ జవహర్ నగర్ ప్రజలకు శుభం జరిగి కోరుకున్న కోరికలన్నీ నెరవేరి ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని తెలిపారు.

## వైభవంగా మేదరి సంఘం ముగ్గుల పోటీలు!!

**ముగ్గుల పోటీల్లో మెరిసిన మహిళలు**
**అలరించిన రంగవల్లులు**





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 14 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మేదరి కుల సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంప్రదాయాలు అట్టహాసంగా వెలిశాయి. పండుగను పురస్కరించుకొని మెదరిబస్తిలో బుధవారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో మహిళలు పోటీపడి తీర్చిదిద్దిన రంగవల్లులు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. సుమారు 40 మంది మహిళలు పాల్గొన్న ఈ వేడుకలో ప్రముఖ వైద్య నిపుణురాలు లక్ష్మీవాణి న్యాయ నిర్ణేతగా వ్యవహరించి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రెడ్డి లక్ష్మి (ప్రథమ), పిల్లి చంద్రకళ (ద్వితీయ), లత (తృతీయ)లను విజేతలుగా ప్రకటించారు. అలాగే పిల్లి రాజేశ్వరి, శనిగరపు లతలకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ప్రత్యేక బహుమతులతో గౌరవించి ఉత్సాహపరిచారు. సంఘం అధ్యక్షులు రెడ్డి భాస్కర్, కోశాధికారి బొమ్మిడి రాజనర్సు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుల సంఘ పెద్దలు శంకరయ్య, బాపు, శ్యాంప్రసాద్, శ్రీనివాస్, రమేష్, మధురయ్య మరియు మహిళా సంఘం అధ్యక్షురాలు సులువ సుగుణ తదితరులు పాల్గొని సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణలో సంఘం ఐక్యతను చాటిచెప్పారు.

## 40 మంది పిల్లలకు భోగి పండ్లను పోసి, బహుమతులు అందజేసిన "జన సేన" విజయ కుమారి



**విజయవాడ , జనవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భోగి పండుగ సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ లో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 40 మంది పిల్లలకి భోగి పండ్ల ను పోసి చాక్లెట్స్ బిస్కెట్స్ తో పాటు పిల్లలు తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీని సేవింగ్స్ చేసుకోవడానికి టెడ్డీబేర్ లాంటి కిడ్డీ బ్యాంక్ ని డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు అవుటుపల్లి విజయ కుమారి ప్రతి ఒక్కరికి బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ కమిటీ సభ్యులు పల్లా ఉమామహేశ్వరి, కొలుసు బేబీ రాణి, చెమట వరలక్ష్మి, మెట్టు కావ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం వైపు యాదవులు అడుగులు వేయాలి..

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ల పిలుపు







**హైదరాబాద్,జనవరి 14 (వార్తాప్రభ) :** యాదవులు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ అన్నారు.హైదరాబాద్ హబ్సిగూడ లోని ఏఎన్ఆర్ గార్డెన్ లో "యాదవ విజను కిరణ్ యాదవ్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, యాదవ ప్రముఖులు చిన్న శ్రీశైలం యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్ ఎంపీ కంటెస్టెంట్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, అంబర్ పేట, శ్రీనివాస్ యాదవ్, పృథ్వీరాజ్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఘనంగా సత్కరించారు. సన్మాన కార్యక్రమానికి అతిథిగా మాజీ మంత్రి కృష్ణ యాదవ్, యాదవ్ ప్రముఖులు వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాస్ యాదవ్, యాదవ్ సర్పంచ్ ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సొధాని భూమన్న యాదవ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్ పాల్గొని ఈ కార్యక్రమంలో సర్పంచులుగా గెలిచిన యాదవులను అభినందించారు. అదేవిధంగా రాబోవు జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్ లో యాదవులే అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని అన్నారు. నూతన యాదవ సర్పంచులను పునాదిగా స్వీకరించి ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని దాన్ని పిల్లర్లుగా భావించి తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో మన సత్తా చాటి, దాన్ని ఇంటి పైకప్పుగా భావించి తదుపరి రాష్ట్ర రాజ్యాధికారాన్ని ఇల్లుగా భావించి ఈ రాజ్యానికి యాదవుడైన మాధవ సేవలు చేయాలని అన్నారు. మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, లలిత యాదవ్, యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ లు మాట్లాడుతూ... బీపీ మండల్ ఆశయ సాధన కోసం యాదవులు కృషి చేయాలన్నారు.బీపీ మండల్ ఆశయాలను గ్రామ గ్రామాన తీసుకెళ్తే బీసీల రాజ్యాధికారం వస్తుందన్నారు.యాదవ సర్పంచుల విజన్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ శ్రీనివాస్ యాదవ్, యాదవ జేఏసీ వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్,యాదవ జేఏసీ ఉపాధ్యక్షుడు అల్లాడి శరత్ కుమార్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బీనవేని మల్లేష్ యాదవ్,యువజన విభాగం అధ్యక్షుడు గంగుల మధు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి యాదవ్,మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్ మరియు పలువురు యాదవ జేఏసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి (రంగనాథ) కళ్యాణం





**విస్సన్నపేట,జనవరి 14 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నరసాపురం శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయం, కలగర రామచంద్రపురం గ్రామంలో శ్రీ అలివేలుమంగ గోదా సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోదా దేవి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కలగర రామచంద్రపురం దేవాలయంలో జరిగిన పూజలలో గ్రామ సర్పంచ్ దేశ రెడ్డి రమా శ్రీనివాసరెడ్డి దంపతులు పాల్గొనగా, నరసాపురం దేవాలయంలో ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. సీతమ్మ అమ్మవారు పద్మావతి అమ్మవారు కానీ వైకుంఠ వాసుని వివిధ రూపాలలో తన వంటి కదిలే మానవరూపంల లోనే వివాహమాడారు వారి అవతారాలలో ఆ విధంగా జరిగింది కానీ గోదాదేవి మానవ కన్యగా ఉంటూ విగ్రహ స్వరూపమైన రంగనాథుని వివాహం ఆడటమే గోదాదేవి కళ్యాణంలో విశిష్టతని విగ్రహ స్వరూపమైన భగవంతుణ్ణి ఆమె అమోఘమైన భక్తితో కదిలేటట్టు చేసుకుందని ఇదే అమ్మవారి గొప్పతనం అని మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని దైవమని విశ్వసించి మనం చెప్పినట్టుగా మనం పిలిచినట్టుగా అది కదల కలుగుతుంది పలకగలుగుతుంది అనే దృఢ సంకల్పంతో విశ్వాసాన్ని గోదాదేవి ( ఆండాళ్ తల్లి) నిరూపించి చూపించింది అని వేద పండితులు తెలియజేస్తున్నారు. అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేటట్టుగా వివిధ రూపంలలో ఉండే భగవంతుడా ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము అసమానము అమోఘము అద్భుతము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుని కదిలేటట్టు చేసింది అని పురాణాలలో పద్యం గద్యం వచనం రూపాలలో లిఖించబ డ్డాయని తెలియజేస్తున్నారు. భక్తి విశ్వాసంతో అమ్మ రామచంద్రుని విలవేల్పు అయిన శ్రీ రంగనాథుని వివాహమాటంతో శ్రీ సీతారాములకే విలవేల్పు అయిందని సీతారాముల స్వామి వారికి తరువాతి కాలంలో అవతరించిన వారికి ఇలవేలు కావడం అమ్మ గొప్పతనం అని వారు తెలియజేస్తున్నారు. కళ్యాణ అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో వందలాది భక్తులు పాల్గొన్నారు.

# పేదవాళ్లకు సొంత ఇల్లు కల నెరవేర్చడమే లక్ష్యం - ఎమ్మెల్యే వనమాడి కొండబాబు





**కాకినాడ,జనవరి 14 (వార్తాప్రభ) :** పేదవాళ్లకు సొంత ఇల్లు కలను నెరవేర్చేందుకు త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్పష్టం చేశారు. పర్లోవపేటలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న 904 టిడ్కో గృహాలను మార్చి నెల నాటికి లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన తెలిపారు. కాకినాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పర్లోవపేట టిడ్కో గృహాల వద్ద నిర్వహించిన "మన ఇల్లు -- మన సంక్రాంతి, సంక్రాంతి సంబరాలు--2026" కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి పరిసరాలను శోభాయమానంగా మలిచారు. కోలాట నృత్యాలతో ఎమ్మెల్యేకు సంప్రదాయబద్ధ స్వాగతం పలికారు. గంగిరెద్దుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భోగి మంట వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చిన్నారులకు భోగిపళ్లు వేసి ఆశీర్వదించారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. పాల పొంగళ్లతో తంబ్రాలు సంప్రదాయ సౌందర్యాన్ని చాటాయి. అనంతరం నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయ ఉద్యోగులు చేసిన సాంస్కృతిక నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడ్కో గృహాల వద్ద ప్రజలతో కలిసి సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేద--గొప్ప తేడా లేకుండా అందరూ కలిసి పండగ చేసుకునే వాతావరణం తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గత ప్రభుత్వం టిడ్కో గృహాలను లబ్ధిదారులకు సకాలంలో అందించలేదని, కాకినాడకు దూరంగా ఉన్న కొమరగిరిలో మాత్రమే గృహాలను అప్పగించిందని విమర్శించారు. పర్లోవపేటలోని 904 గృహాలను విస్మరించారని, వాటిని ఇప్పుడు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే కొమరగిరి ప్రాంతంలో కూడా గృహ నిర్మాణానికి అధికారులతో సమీక్షించి నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ కాకినాడను క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరం అని పిలుపునిచ్చారు. సంక్రాంతి సంబరాల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు, వివిధ క్రీడలు, క్రికెట్ మ్యాచ్‌లలో విజేతలకు ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎస్ఈ పి. వెంకట్రావు, టీకెఆర్వో శైలజ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఇఇలు ఆదినారాయణ, మాచ్చురావు, ప్రవీణ్, నగర పాలక సంస్థ మేనేజర్ శిరీష్, టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఏపీ ఎన్జీవో సంఘం నాయకులు జి. రామ్మోహన్, మూర్తిబాబు,మాజీ అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం,తుమ్మల సునీత రమేష్, పలివెల రవి అనంత కుమార్, చింతలపూడి రవి, గోపాలకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెల్యూట్ ఇండియన్ అవార్డుకు ఎంపికైన నూకల శ్యామలరావు గుప్తా..



**గుడివాడ (కలిదిండి),జనవరి 14 (వార్తాప్రభ) :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ స్థాయిలో 250 మందికి సెల్యూట్ ఇండియన్ అవార్డు ప్రకటించారు. వారిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిగా కలిదిండి మండలం తాడినాడ గ్రామానికి చెందిన నూకల నాగ వెంకట శ్యామలరావు గుప్తా కి అవార్డు లభించినది. బుధవారం జిల్లా ట్రెజరర్ చిట్టూరి శ్రీనివాసరావు, జిల్లా సెక్రెటరీ ఘంటసాల భరతుడు లు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కలిదిండి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఊర శ్రీధర్, వాసవిక్లబ్ నాయకులు గాదె మోహన్ బాబు, వాసవి క్లబ్ కలిదిండి గోల్డ్ అధ్యక్షులు ఊర ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి మరియు మానవత శాఖ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్.కె. సేవలు అభినందనీయం

## - బిజెపి జిల్లా నేత సూరే గాంధీ



**గుడివాడ,జనవరి 14 (వార్తాప్రభ) :** మనతో పాటు పొరుగువారు కూడా సంతోషంగా ఉండాలనే ఆలోచనతో బిజెపి నాయకుడు మాచర్ల రామకృష్ణ (ఆర్.కె) అందిస్తున్న సేవలు అభినందనీయమని బిజెపి జిల్లా నాయకులు సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) అన్నారు. బుధవారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో ఆర్కె ఆధ్వర్యంలో కార్మికులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సూరే గాంధీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రాల్లో అతి ముఖ్యమైన పండుగ సంక్రాంతి పండుగని ఈ క్రమంలో మనతోపాటు పొరుగువారు కూడా సంతోషంగా ఉండాలని ఆలోచనతో ఆర్కె కార్మికులకు దుప్పట్లు, మిఠాయిలు అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోనం గోపిక, కొత్త చలపతి రావు, రీటా, లంకా రాంబాబు, మహమ్మద్ హూస్సేన్, గాదే చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగుంట సతీష్ కుమార్ ఫామ్ హౌస్ లో బోగి పండుగ సందడి





**హనుమాన్ జంక్షన్,జనవరి 14 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ పర్యవేక్షణలో ఫామ్ హౌస్ లో బుధవారం ఉదయం బోగి పండుగ అత్యంత ఉత్సహంగా జరిగింది. ఫామ్ హౌస్ ప్రాంతమంతా రంగవల్లులు గొబ్బెమ్మ తీర్చిదిద్దారు. ఫామ్ హౌస్ లోని శ్రీకృష్ణుడు విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోగిమంట వేసి ప్రత్యేక పూజలు చేశారు. వచ్చిన ప్రతి ఒక్కరికి పుట్టగుంట సతీష్ కుమార్ స్వాగతం పలికారు. చిన్న పిల్లల కోలాట నృత్యం పలువురిని ఆకట్టుకుంది. అలాగే గంగిరెద్దుల విన్యాసాలు, ఆహుతులను ఆకట్టుకున్నాయి. హరిదాసుల కీర్తనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి ఎం? సుదీర్ కుమార్, మాజీ మంత్రి మాగంటి బాబు, ఆంధ్రా హాస్పటల్స్ ఎం డి, రమణ మూర్తి తో పాటు పలువురు ప్రముఖులు అభిమానులు, కుటుంబ సభ్యులు, మహిళలు ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.

# కన్నుల పండువగా శ్రీ గోదా శ్రీనివాసుల కళ్యాణం



**గుడివాడ,జనవరి 14 (వార్తాప్రభ) :** స్థానిక పాటి మీద జగన్నాథపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక ధనుర్మాస మహోత్సవముల సందర్భముగా తిరుప్పావై 29వ పాశు రామ్ పురస్కరించుకొని మంగళవారం ఉదయం శ్రీ గోదా శ్రీనివాసుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతముగా వేదమంత్రోచరణల తో భక్తి పాటలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణకర్తలు అయినటువంటి చలసాని సౌరీ రాజన్ పెరుమాళ్ళు పద్మ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు కళ్యాణం పీటలపై కూర్చొని ఉండగా శ్రీ స్వామివారి కళ్యాణ వైభవంగా నిర్వహించారు. దేవస్థానం తరపున కార్యనిర్వహణాధి కందులు వేణుగోపాలరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ మరియు సభ్యులు అందరూ కలిసి శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రములను సమర్పించి ఉన్నారు. అనంతరం భారీ అన్న సమారాధన తదియ రాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంనకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చేకూరు జగన్మోహన్ రావు, కుటుంబ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు ఆండాల్ గోష్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ధనుర్మాస మహోత్సవాలు



**గుడివాడ,జనవరి 14 (వార్తాప్రభ) :** పాటిమీద జగన్నాథపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక ధనుర్మాస మహోత్సవములు శ్రీ గోదా శ్రీనివాసుల కళ్యాణముతో పూర్తి అయినాయనీ అని కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాల రావు తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్క భక్తునికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసినారు. బుధవారం తో ధనుర్మశ వ్రతం పూర్తి అయిన సందర్భంగా ఉదయం గోష్టి నందు ధనుర్మాస నెల రోజులకు సంబంధించిన ఆదాయ వ్యయముల గురించి భక్తుల అందరి సమక్షంలో శ్రీ స్వామివారికి దర్బారు సేవ రూపంలో తెలియజేయడం జరిగినది. తదనంతరం ధనుర్మాస కర్తలను మరియు విశిష్ట సేవకులను అందరి తరపున కొందరిని దుశ్శాలువ సత్కరించడం జరిగినది. అమ్మ కన్స్ట్రక్షన్స్ అధినేత, మాజీ చిన్న తిరుపతి దేవాలయ ధర్మకర్త మాటూరి రంగనాథ్ –శ్రీవల్లి దంపతులు శ్రీ స్వామివారికి రెండు భూచక్రపు గొడుగులను వితరణగా అందించియున్నారు. సదరు గొడుగులను ఉత్సవముల సందర్భంలో శ్రీ స్వామివారిని ఊరేగింపుగా తీసుకొచ్చి సందర్భంగా ఉపయోగించడం జరిగిందన్నారు. సదరు దాతలకు శ్రీ స్వామివారి శాస్త్రం తీర్థ ప్రసాదములు అందజేసి యున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరాం ప్రసాద్, అర్చక స్వామి ధర్మకర్తల మండల సభ్యులు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సేఫ్టీ ఫస్ట్ నినాదంతో ముందుకు : సి ఐ శ్రీనివాస్




**గుడివాడ,జనవరి 14 (వార్తాప్రభ) :** : కృష్ణా జిల్లా ఎస్.పి. వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, గుడివాడ డి.ఎస్.పి. వి. ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో, గుడివాడ వన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుడివాడ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది. సంక్రాంతి పండుగల సందర్భంగా రహదారులపై వాహన రద్దీ పెరుగుతున్న దృష్ట్యా, ప్రజలు అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని పోలీసు అధికారులు సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగాన్ని నియంత్రించాలని, తెలిపారు. ఈ సందర్భంగా గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంకిపాడు రోడ్డులో ఉన్న ఏఎన్ఆర్ కళాశాల వద్ద, హనుమాన్ జంక్షన్ రోడ్డులో ఉన్న వి.కె.ఆర్ ఠ వి.ఎన్.బి కళాశాలల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. "సేఫ్టి ఫస్టు నినాదాన్ని ప్రతి ఒక్కరూ పాటించి ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని కోరారు.

# భోగి వేళ... నారావారిపల్లెలో మంత్రి లోకేశ్ 81వ రోజు ప్రజాదర్బార్

**నారావారిపల్లె,జనవరి 14 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 81వ రోజుకు చేరుకుంది. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలోని తన నివాసంలో భోగి పండుగ రోజున (బుధవారం) ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. పండుగ పూట ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ను కలిసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# సమైక్యతను చాటే మాత్ర పర్వదినం సంక్రాంతి: ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం/ఉప్పలగుప్తం,జనవరి 14 (వార్తాప్రభ) :** భారతీయ సంస్కృతి,రైతుల కృషికి గౌరవం తెలిపే పండుగగా కుటుంబ సమైక్యతనుచాటే మహత్తర పర్వదినంగా సంక్రాంతి పండుగకు విశిష్ట స్థానం ఉందని ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు తెలిపారు. మండల పరిధిలోని ఎస్ యానం బీచ్ నందు ఆంధ్ర గోవా కోకో బీచ్‌లో జనవరి 14, 15, 16 తేదీల్లో సంక్రాంతి సంబరాలను స్థానిక ఎమ్మెల్యే ఆనందరావు ఆర్డీవో కే మాధవి జిల్లా పర్యాటక అధికారి అన్వర్లు ప్రారంభించా రు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ మూడు రోజుల సంక్రాంతి పండుగ ను కన్నుల పండుగగా బీచ్ నందు నిర్వహించుకోవాలన్నారు. జిల్లా అధికారుల పర్యవేక్షణలో ప్రభుత్వ వ్యవసాయ ఉద్యాన తదితర స్టాల్స్ తో పాటుగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన వివిధ పోటీలను ఫుడ్ స్టాల్స్, రెస్టారెంట్లు ప్రారంభించారు. లక్షలాది మంది పర్యాటకులు పాల్గొనేలా బీచ్ ను అలంకరించడం జరిగిందన్నారు. పర్యాట కులను విశేషంగా ఆకట్టుకునేలా పలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాలు,ముగ్గులు స్థానిక వంటకాలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యా యన్నారు. ఆంధ్ర గోవా కోకో బీచ్‌లో జనవరి 14 నుంచి 16 వరకు ఘనంగా నిర్వహించబడే సంక్రాంతి సంబరాలకు స్వాగతం పలికారు.ఎస్. యానం నందు గల సుందరమైన గోవా కోకో బీచ్ ప్రాంగణంలో నిర్వహించబడు తున్న సంక్రాంతి సంబరాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. సంక్రాంతి అనేది మన భారతీయ సంస్కృతికి ప్రతీక. రైతుల కృషికి గౌరవం తెలిపే పండుగగా, కుటుంబ సమైక్యతను చాటే మహత్తర పర్వదినంగా సంక్రాంతి పండుగకు విశిష్ట స్థానం ఉందన్నారు ఇలాంటి పండుగలను ప్రజలతో కలిసి, ప్రకృతి సోయగాల మధ్య జరుపుకోవడం మన సంప్రదాయాలకు మరింత అందాన్ని చేకూరుస్తుందన్నారు. ఆర్డిఓ కే మాధవి ప్రసంగిస్తూ గోవా కోకో బీచ్ వంటి పర్యాటక ప్రాంతా లలోని ఈ తరహా సంబ రాలు స్థానికంగా నిర్వ హించడం ద్వారా మన జిల్లాలోని పర్యాటక అవకా శాలను విస్తరించడంతో పాటు, స్థానిక కళాకారుల కు, యువతకు, స్వయం ఉపాధి వర్గాలకు మంచి అవకాశాలు కలుగుతా యన్నారు. పర్యాటకపరంగా జిల్లా అభివృద్ధికి కూడా దోహదపడుతుందన్నారు.ఈ సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ ఆటలు, కళా ప్రదర్శనలు మన సంస్కృతి గొప్పదనానికి అద్దం పట్టేలా నిర్వహించడం ఎంతో గర్వ కారణంగా ఉందన్నారు. ఈ సంబరాలలో ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరుకుంటున్నానన్నారు.ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం,సిరి సంపదలు నింపాలని ఆకాంక్షిస్తూ మీ అందరికీ హృదయపూ ర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పర్యాటక అధికారి అన్వర్, ఉద్యాన అధికారి బి.వి.రమణ వ్యవసాయ అధికారి వెంకట రామారావు, వివిధ శాఖల సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గుడివాడ ఏరియా హాస్పిటల్ లో బ్లడ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య మరియు మాట్రస్టు సభ్యుడు దేసు సురేష్ తదితరులు పాల్గొని రక్తదానము చేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ వివేకానంద ఆశయాలు యువత పాటించాలని చెప్పడం జరిగినది.

–గుడివాడ,జనవరి 14 (వార్తాప్రభ) :





































## కన్నుల పండుగ గా గోదాదేవి కళ్యాణం



**కృత్తివెన్ను,జనవరి 14 (వార్తాప్రభ) :** చినగొల్లపాలెం గ్రామంలో శ్రీ సీతారామాలయం లో బుధవారం గోదాదేవి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.150 సంవత్సరాలక్రితం స్వర్గీయ యాళ్ళ నరసింహస్వామి గారిచే నిర్మించబడ్డ ఈ దేవాలయం కృత్తివెన్ను మండలంలోని ప్రసిద్ది చెందిన దేవాలయం.ప్రతి సంవత్సరం భోగి పండుగ రోజున శ్రీమతి గోదాదేవి,శ్రీరంగనాథస్వామి ల కళ్యాణ వేడుక రంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు దూర ప్రాంతాల నుండి తరలి వచ్చారు. ఈ కళ్యాణ వేడుకలో ఆలయ కమిటీ సభ్యులు యాళ్ళ సోమశేఖర్, పులపర్తి ఉదయ మాణిక్యాలరావు, కొప్పినీడి సూర్య ప్రకాష్, యాళ్ళ పూర్ణ చంద్రరావు, కొప్పినీడి రవికిరణ్,తాతాజీ నాయక్,యాళ్ళ దాసు, యాళ్ళ పెదబాబు, యాళ్ళ సీతారామస్వామి, నగేష్, కిరణ్,నాని,బోనం నాని పలువురు భక్తులు పాల్గొన్నారు. తదనంతరం స్వామి వారి అన్న సమారాధన కార్య క్రమంలో విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

## నియర్ సర్ఫేస్ జియో ఫిజిక్స్ అవార్డ్ - 2025 కి ఎంపికైన భట్ట జ్ఞాన కుమార స్వామి



**పెడన,జనవరి 14 (వార్తాప్రభ) :** నియర్ సర్ఫెజ్ జియో ఫిజిక్స్ అవార్డు -2025 కు పెడన పట్టణానికి చెందిన భట్ట జ్ఞాన కుమార స్వామి ఎంపికయ్యారు. ఆయిల్ ఇండియా లిమిటెడ్ తమ అధికారిక ఫేస్ బుక్ అకౌంట్ ఇన్స్టాగ్రామ్ లో ఈ విషయాన్ని షేర్ చేసింది. కుమార స్వామి భూమి పర్యావరణం మానవత్వం రంగాలలో సేవ చేసే వారికి ఆక్వా ఫౌండేషన్ జాతీయ స్థాయిలో అందించే ఎక్సెలెన్స్ ఇన్ ఎన్విరాన్మెంటల్ అండ్ ఇంజనీరింగ్ జియో ఫిజిక్స్ విభాగంలో గ్లోబల్ నియర్ సర్ఫేస్ జియో ఫిజిక్స్ అవార్డ్ - 2025 ను కాకినాడ ఆయిల్ ఇండియా లిమిటెడ్ కు చెందిన కృష్ణా గోదావరి బేసిన్ పరిధిలోని భూ భౌతిక శాస్త్ర డీజీఎమ్ ఎమ్ బి పి భట్ట జ్ఞాన కుమార స్వామికి ఫౌండర్ ఛైర్మన్ డి డి ఎ జి మినరల్ ఎక్స్ప్లోరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ సి.ఎమ్.డి డాక్టర్ గోపాల్ ధావన్, ఎ ఎఫ్ అకాడమీ & ఆక్వా ఫౌండేషన్ చైర్మన్ పర్సన్ ఓవర్ సీజ్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంజయ్ రత్న చేతుల మీదుగా న్యూ ఢిల్లీ లో ప్రధానం చేయటం జరిగినది.భూగర్భ అన్వేషణలో జ్ఞాన కుమార స్వామి నూతన పద్ధతి ద్వారా భూగర్భ అన్వేషణకు లేదా భూగర్భ అన్వేషణలో వినియోగించే సాంకేతిక విధానాలకు అనువుగా ఉండే ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి అయ్యే ఖర్చు చాలా వరకు తగ్గిపోతుంది.భూగర్భ అన్వేషణకు కావలసిన సురక్షిత ,సుస్థిరమైన మౌలిక వసతులు అభివృద్ధి చేయటం సులభం అవుతుంది. ఆయిల్ ఇండియా లిమిటెడ్ తమ అధికారిక ఫేస్బుక్అకౌంట్ లో షేర్ చేసిన గ్లోబల్ నియర్ సర్ఫేస్ జియో ఫిజిక్స్ అవార్డ్ 2025 ప్రధానోత్సవ ఫోటో లను చూసిన పలువురు ఫోన్ ద్వారా భట్ట జ్ఞాన కుమార స్వామికి శుభాకాంక్షలు తెలియచేశారు.దేశ అభివృద్ధిలో ఎంతగానో తోడ్పడే మానవ వనరుగా భట్ట జ్ఞాన కుమార స్వామి ఎదగడం పట్ల పెడన బ్రహ్మపురం ప్రజలు కుటుంబ సభ్యులలో హర్షం వ్యక్తం చేసారు. జ్ఞాన కుమార స్వామికి ఈ అవార్డ్ రావటం పట్ల ఆయన చదువుకున్న బ్రహ్మపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భట్ట జ్ఞాన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ది హిందూ కళాశాల లలో తన తోటివిద్యార్థులు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎక్కడోపుట్టి ఎక్కడో పెరిగి....

### • పెనుమల్లి హైస్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



**పెడన,జనవరి 14 (వార్తాప్రభ) :** "ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము.. చదువులమ్మ చెట్టునీడలో".. ఈ పాట ఎంతోమంది విద్యార్థుల హృదయాలను కదిలించింది.అయితే అలాంటి సంఘటనే బుధవారం నాడు పెడన మండలం పెనుమల్లి గ్రామం జిల్లాపరిషత్ హైస్కూల్లో బుధవారం జరిగింది. దాదాపు 31 సంవత్సరం తర్వాత 1994-95 పదవతరగతి బ్యాచ్ సమావేశం జరిగింది.అయితే జూనియర్ ఎన్ టీ ఆర్ సినిమాలో ఆ పాట పాడుకున్న సందర్భం వేరు. విద్యార్థులు కాలేజీ నుంచి విడిపోయే టపుడు ఈ పాట పాడుకున్నారు. ఇక్కడ మాత్రం విడిపోయిన 31 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ద్వారా ఆ పాటను మరోసారి జ్ఞప్తికి తెచ్చుకున్నారు. ఈసందర్భంగా తమకు అప్పట్లో విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు మోతుకూరి అర్జునరావు దామోదరరావు ప్రసాద్ మాష్టార్లను ఘనంగా సత్కరించారు.అలాగే ఎవరెవరు ఎక్కడెక్కడ పనిచేస్తున్నారో అనుభవాల ను పంచుకున్నారు.స్కూల్ తలిదండ్రుల కమిటీ చైర్మన్ కాట్రగడ్డ నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఎ.నాగేశ్వరావు పూర్వ విద్యార్థులు గరికపాటి రామా నాయుడు( గ్రామ సర్పంచ్ )శీరం సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## మల్లేశ్వరం గ్రామంలో మహిళలకు రంగవల్లుల పోటీలు

**పెడన,జనవరి 14 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో బుధవారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ చెన్ను శ్రీనివాసరావు మాతృమూర్తి చెన్ను సీతారావమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు మిక్సీలు బహుకరించడమైనది. అంతే కాకుండా రెండు ఉత్తమ బహుమతులు కూడా అందించారు. పోటీ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానం చేయడమైనది. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ పోటీలు జరిగాయి.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ఐ టీడీపీ ఇంచార్జ్ గంగుమోలు శివన్నారాయణ గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో భోగి పండుగ..

### • శాస్త్రోక్తంగా గోదాదేవి రంగనాథుని కళ్యాణం.





**చల్లపల్లి/అవనిగడ్డ,జనవరి 14 (వార్తాప్రభ) :** భోగభాగ్యాల భోగి పండుగను అవనిగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. దేవాలయాల వద్ద ,వీధి కూడళ్లలో వేకువజామునే భోగి మంటలు వేసి సంక్రాంతి పండుగకు శ్రీకారం చుట్టారు. చల్లపల్లిలోని శ్రీ గరుడ ఆంజనేయ స్వామి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసం ముగింపు సందర్భంగా ఆలయ అర్చకులు బృందావనం ధన్వంతరాచార్య అర్చకత్వంలో గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తుల విరాళాలతో నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.ఇదే విధంగా పలు ఆలయాల్లో గోదా కళ్యాణ మహోత్సవాలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188